## బీ అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే





**గుమ్మలక్ష్మీపురం, పెన్ పవర్ , జనవరి -22:** గుమ్మలక్ష్మీపురం మండలంలోని మంగళవారం కొత్తగూడ గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగింది అని తెలియగానే బుధవారం బాధితులను పరామర్శించేందుకు , ప్రభుత్వ విప్ ,కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి కొత్తగూడ గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితులను, రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు నిత్యవసర సరుకులను అందజేసి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, టిడిపి సీనియర్ నాయకురాలు బిడ్డిక.పద్మావతి, కద్రక కళావతి మరియు రెవెన్యూ, సచివాలయ సిబ్బంది మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంటాను కలిసిన బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడు



**భీమిలి,పెన్ పవర్,జనవరి 22 :**బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎం.ఎం.ఎన్. పరశురా మరాజు బుధవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశా రు. అధ్యక్షునిగా ఎంపికైనందుకు గంటా తో పాటు ఆయన తనయుడు, టీ.డీ.పీ యువనేత గంటా రవితేజలు పరశు రామరాజును అభినం దించి శాలువాతో సత్కరించారు.కొత్త బాధ్యత లను సమర్ధంగా నిర్వహించాలని,కూటమిని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని ఈ సం దర్భంగా గంటా అన్నారు.

## జీడి మామిడిలో ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, అంతర్ పంటలపై శిక్షణ





**గుమ్మలక్ష్మీపురం జనవరి 22, పెన్ పవర్ :**

గుమ్మ లక్ష్మీపురం మండలం లో గల లోవముతా గిరిజన గ్రామాల్లో (ఆర్ వై ఎస్ ఎస్) రైతు సాధికారిక సంస్థ ప్రకృతి వ్యవసాయం, ఏ పీ సీ ఎన్ ఎఫ్ ప్రాజెక్టు మేనేజర్, షణ్ముఖరాజు ( డి పి ఎం ) గారి ఆదేశాల మేరకు.. మరియు వెలుగు సంస్థ సమన్వయంతో,పి ఓ గారు, మరియు ఎం డి గారు ఆదేశాల మేరకు , జీడి మామిడి, అంతర్ పంటలపై జీడి మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమాలు మరియు అవగాహన సదస్సులు నిర్వహించారు.

ఈ సందర్భంగా బుధవారం మండలంలో గల కుశ, కొత్తవలస గ్రామాల్లో... ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో( ఆర్ వై ఎస్ ఎస్) ఎం సి ఆర్ పి : ఎం సీతారాం, మాట్లాడుతూ... భూమిని సారవంతంగా ఉంచాలని ,అలగే ద్రావణాలు కషాయాలు, గ్రోత్ ప్రమోటర్స్ గురించి చెప్పడం జరిగింది, వీటి వల్ల కూడా చాలా ఉపయోగాలు ఉన్నాయని ఆయన రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి,ఆర్ వై ఎస్ ఎస్ సంస్థ, సి ఏ. ఎన్.గౌరీశంకర్, వెలుగు సంస్థ. సి సి. పాపారావు, వి.వో. ఏ : ప్రవీణ్, ఐ సి ఆర్ పి, లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మరియు గ్రామ జీడి మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వమిత్వ యోజన సర్వే





**గుమ్మలక్ష్మీపురం 22 జనవరి 22, పెన్ పవర్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు సమిత్వ పథకం సర్వే నిర్వహించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా మండలం, లో గల, బాలేశు పంచాయతీ, రేగిడి గ్రామంలో బుధవారం పంచాయతీ సెక్రెటరీ, బి.కృష్ణారావు గారి ఆధ్వర్యంలో ఈ ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక లిక్విడిటీని పెంచుతూ ఖచ్చితమైన భూ రికార్డులను అందించడం ద్వారా ఆస్తి వివాదాలను తగ్గించడానికి ఈ పథకం ఉద్దేశించబడిందని ఆయన అన్నారు.

అదేవిధంగా ప్రణాళిక, ఆదాయ సేకరణను క్రమబద్ధీకరించడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తి హక్కుల గురించి ఈ పథకం లక్ష్యం అని ఆయన అన్నారు

ఈ కార్యక్రమానికి, సచివాలయ సిబ్బంది:- అగ్రికల్చర్ అసిస్టెంట్: ఎం.పావని, మహిళా పోలీస్: కె. సరోజిని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ : వి. ప్రవీణ్, మరియు బూత్ ఇంచార్జ్, కే. శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా భాగస్వామ్యంతోనే చెరువుల పునరుజ్జీ వం







**భీమిలి ఎమ్మెల్యే గంటా**

**భీమిలి,పెన్ పవర్,జనవరి 22** :జీవనాధారమైన నీటిని సంరక్షించుకోవడంలో భాగంగా చెరువులను పునరుజ్జీవం చేసుకోవ డం ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిన విషయమ ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నా రు. ధాన్ ఫౌండేషన్, వి.ఎం.ఆర్.డి.ఎ.జీ.వీ.ఎం సీ,జిల్లా యంత్రాంగాల సంయుక్త ఆధ్వర్యంలో కాపులుప్పాడలో బుధవారం సి.ఎ.ఎస్.సి.ఎ. డి.ఈ. పథకం ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. పట్టణీకరణ కారణంగా అనేక చె రువులు కనుమరుగైపోవడం లేదా చెత్తా చెదా రంతో నిండిపోవడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా భాగస్వామ్యంతోనే చెరు వు గర్భాలను రక్షించుకోవడం సాధ్యపడుతుంద ని చెప్పారు. చెరువు పునరుజ్జీవంతో పాటు సుందరీకరణపై దృష్టి పెట్టి కాపులుప్పాడ చెరు వును అందరికీ ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నా రు. తాను అనకాపల్లి ఎంపీగా ఉన్నప్పుడు పూడిక తీత కోసం పొక్లెయిన్, టిప్పర్లను ఉచితంగా ఇచ్చేవాడినని, ప్రజల నుంచి వచ్చిన అనూహ్య స్పందన చూసి నీరు - చెట్టు అనే ప్రభుత్వ కార్య క్రమంగా రాష్ట్రమంతా దాన్ని అమలు చేశారని వివరించారు. భీమిలి నియోజకవర్గంలోని అనేక చెరువులు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని, వాటి ని సంస్కరించడానికి స్పెషల్ డ్రైవ్ అమలు చే యాలన్నారు. రూ.98 లక్షలతో 16 చెరువుల కు పునరుజ్జీవం తీసుకురావడం అభినందనీయ మని పేర్కొన్నారు. అనంతరం అధికారులతో కలిసి కాపులుప్పాడ చెరువును పరిశీలించారు. ఎంపీ శ్రీభరత్, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్,ఆయి ల్ సీడ్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి,రై తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పశుపోషకుల ఆర్థికాభివృద్ధికే శిబిరాలు

మండల పశు వైద్యాధికారి రాజేష్



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి22:**గ్రామాల్లో పాడి రైతులు, పశు పోషకుల ఆర్థికాభివృధికి తోడ్పడుటకే ప్రభుత్వం వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని రైతులంతా వీటిని వినియోగపర్చుకోవాలని మండల పశువైద్యాధికారి కే. రాజేష్ అన్నారు. ఉచిత పశు వైద్యశిబిరాల కల్పనలో భాగంగా బుధవారం మండలంలోని డౌనూరు, మూలపేట గ్రామాల్లో ఆయా సర్పంచ్ లు పొట్టిక భవానీ, పోతరాజు, రావుల వెంకటలక్ష్మిల ఆధ్వర్యంలోపశు వైద్య శిబిరాలను నిర్వహించారు. 42 అనారోగ్యం పొందిన పశువులతో పాటు 80 పెయ్యాలు,268 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ వైద్యం నిర్వహించినట్టు వైద్యాధికారి రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయితీల్లో సర్పంచ్ లు పొట్టిక భవానీ, వెంకటలక్ష్మితో పాటు పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ నెల 30 వరకు నిర్వహించే ఈ ఉచిత పశు వైద్య శిబిరాలను అన్ని పంచాయతీల్లో రైతులు, పాడి పశువులు ఉన్న వారు దగ్గరకు వచ్చి వైద్యం అందిస్తున్నందున ప్రతి రైతు ఒక్క రూపాయి ఖర్చులేని ఈ శిబిరాలను ఉపయోగించుకోవాలని వైద్యాధికారి రాజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వెటర్నరీ అసిస్టెంట్స్ దాస్, కుమార్, భుజ్జిబ్యాబు,కిషోర్ పాల్గొన్నారు.

## టి నీలిమకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 22** :నిపుణుల బృందం సిఫారసు మేరకు టీ నీలిమ సిద్ధాంత వ్యాసం ఏ స్టడీ ఆన్ ఫోస్టరింగ్ లాంగ్వేజ్ లెర్నింగ్ ఇన్ ఇంగ్లీష్ ఫర్ స్పెసిఫిక్ పర్పస్( ఈఎస్ పి) లెర్నర్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ జేఎన్టీయూకే అధికారులచే ఆమోదముద్ర పొందినది.ఈమెకు పిహెచ్డి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు ఇంగ్లీష్ విభాగంలో లభించింది. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని ఈ ఎఫ్ ఎల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఎడ్యుకేషన్ లోని ఇఎల్టి విభాగాధిపతి డాక్టర్ జి సువర్ణ లక్ష్మి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన గంటా





**నాణ్యత పెంచాలని సూచన**

**భీమిలి, మధురవాడ, జనవరి 22** :జీ.వీ.ఎం.సీ 5 వ వార్డులోని అన్న క్యాంటీన్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి రోజూ మధ్యాహ్నం, రాత్రి ఎంతమంది భోజనం చేస్తు న్నారనే రికార్డును పరిశీలించారు. మధ్యాహ్నం 350 మంది, రాత్రి 200 మంది సగటున వస్తు న్నారని సూపర్ వైజర్ చెప్పారు. డిమాండ్ లేనప్పుడు మిగిలిపోయిన ఆహార పదార్థాలు ఏం చేస్తారనేది ఆరా తీశారు. మిగతా ప్రాంతాల్లో ఆహార పదార్థాల అవసరాలను తెలుసుకుని వాటిని అక్కడకు పంపుతామని క్యాంటీన్ ఉ ద్యోగులు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు తెలుసుకోవడానికి క్యాంటీన్ లో మధ్యాహ్న భోజనం తిన్నారు. అన్నం సరిగా ఉడకలేదని, భవిష్యత్ ఇలాంటి ఫిర్యాదు రాకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూపర్ వైజర్ ను హెచ్చరిం చారు. భోజనం చేస్తున్న ప్రజలతో నాణ్యత గురించి కొంతసేపు మాట్లాడారు. సాధారణంగా అన్న క్యాంటీన్ లో భోజనం బాగానే ఉంటుంద ని, బుదవారం మాత్రం అన్నం పూర్తిగా ఉడక లేదని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం క్యాంటీన్ ఉద్యోగులు తమ సమస్య లను గంటా దృష్టికి తీసుకువెళ్లారు.స్థానిక టీ.డీ పీ.నాయకులు మొల్లి లక్ష్మణరావు,బోయి వెం కట రమణ,నమ్మి రవి,రామునాయుడు,గుప్తా, రమణ తదితరులు పాల్గొన్నారు.

## : ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారించ కుంటే చర్యలు



- కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగదీశ్వరి....
- కురుపాం లో డయేరియా కేసులు విజృంభణ అన్న పెన్ పవర్ దిన పత్రిక కథనం పై స్పందించిన ఎమ్మెల్యే...

**కురుపాం, పెన్ పవర్, జనవరి- 22,**

ప్రజా ఆరోగ్య సమస్యల పై అధికారులు దృష్టి సారించ కుంటే చర్యలు తప్పవని కురుపాం ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ జగదీశ్వరి అధికారులను సూచించారు. కురుపాం మేజర్ పంచాయతీ లో పలు వీధుల్లో గత వారం రోజులుగా డయేరియా బారిన పడిన గౌడువీధి, గాంధీనగర్, శోభలతా దేవి కాలనీ, ల్లో పరిస్థితు లు పై ఎమ్మెల్యే వైద్య, అరోగ్య శాఖ అధికారులు ను అడిగి ఆరా తీశారు.అలాగే గౌడు వీధి, గాంధీ నగర్ కాలనీ ల్లో పరిస్థితులను ఆమె నేరుగా పరిశీలించారు. అలాగే వైద్య, అరోగ్య శాఖ అధికారులు, ఎంపిడిఓ, ఆర్. డబ్ల్యు .ఎస్ ,పంచాయతీ అధికారులను పరిస్థినీ అడిగి తెలుసుకున్నారు. వైద్య శాఖ అధికారులు పరిస్థితి అదుపులో ఉన్నట్లు తెలిపారు. అలాగే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలుపగా..పరిశీలించిన ఎమ్మెల్యే నేరుగా బాధితుల వద్దకు వెళ్ళి పరిస్థితి నీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రజా ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని,త్రాగు నీటి కలుషితం, ఆపారి శుధ్యం పై దృష్టి పెట్టాలని ,ఎక్కడెక్కడ పైపు లైన్లు మరామ్మతులకు అన్నది గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఉమా మహేశ్వరి, డీ ఈ నాగేశ్వర రావు, కన్వీనర్ కొండయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ రంజిత్, మాజీ ఎంపీపీ రమణ మూర్తి, బీజేపీ నాయకులు ధూళి, జన సేనా నాయకులు వంశీ, టీడిపి నాయకులు ఆకుల రమేష్, కర్రి శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కానిస్టేబుల్స్ నియామకల్లో అపశృతి

- చికిత్స పొందుతూ అభ్యర్థి మృతి
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 23 :** స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియా మకాలకు పోలీసు పరేడ్ గ్రౌండులో జనవరి 21 న చేపట్టిన పి.ఈ.టి. పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థి, అస్వస్థతకు గురై, అపస్మారక స్థితికి చేరుకొని, విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 22 న తెలిపారు.దత్తిరాజేరు మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన బౌడు పల్లి రవి కుమార్ (22 సం.లు) అనే వ్యక్తి జనవ రి 21న పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు.పి. ఈ.టి.పరీక్షల్లో ప్రాధమిక అర్హత పరీక్ష అయిన 1600 మీటర్ల పరుగులో పాల్గొని, అస్వస్థతతకు గురై, అపస్మారక స్థితికి చేరుకున్నారన్నారు. వెంటనే, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది స్పం దించి, ప్రాథమిక చికిత్సను అందించారన్నా రు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత అభ్యర్థి ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో మహారాజా సర్వజన ఆసుపత్రికి తరలించి, వైద్యం అందించారన్నారు. అయిన ప్పటికీ, అభ్యర్థి ఆరోగ్యం మెరుగు కాకపోవడంతోఅతని కుటుంబ సభ్యుల సమక్షంలో పట్టణంలోని తిరుమల మెడికవర్ ఆసుపత్రికి తరలించి, వైద్యం అందించారన్నా రు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తిరుమల మెడికవర్ ఆసుపత్రిని సందర్శించి, చికిత్స పొందుతున్న బౌడుపల్లి రవి కుమార్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో మా ట్లాడి, వైద్యుల సూచనలతో విశాఖ పట్నం లోని మెడికవర్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించామ న్నారు. అంతేకాకుండా,వారి కుటుం బ సభ్యులకు అండగా ఉండి, సహా యపడేందుకు వన్ టౌన్ ఎస్.ఐ నరేష్ మరియు పోలీసు సిబ్బందిని కూడా పంపాలని వన్ టౌన్ సిఐను జిల్లా ఎస్పీ ఆదేశించారు. బౌడుపల్లి రవి కుమార్ (22 సం.లు) విశాఖపట్నంలోని మెడిక వర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జనవరి 22న తెల్లవారు జామున 3 గంటల సమయం లో మరణించిన ట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# పంచాయితీల్లో అభివృద్ధి పనుల వేగవంతం

సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో ప్రసాద్ అదేశం



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 22:** ప్రభుత్వం నిర్దేశించిన వివిధ అభివృద్ధి పనుల నిర్వహణ తో పాటు డేటాసేకరణ, పి అర్ వన్ యాప్ లో వివరాలు డైలీ క్లోరినేషన్, అర్ డబ్యూరీ ఎస్ ఇతర పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ సచివాలయ సిబ్బందికి, ఇంజినీరింగ్ అధికార్లుకు ఆదేశించారు. మండల పరిధిలో ఉన్న అన్ని సచివాలయ కార్యదర్శులు, డిజిటల్, ఇంజినీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లుతో పాటు మండల సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయితీల్లో జరిపే వివిధ సర్వేలు, తాగునీరు, నిర్మాణ పనులను ఏ మేరకు నిర్వహించింది సిబ్బందితో సమీక్షించారు. పి ఎం షెడ్ నిర్వహణ, గార్బెజి చీప్ కలెక్షన్ మరియు డిపాజిషన్, అతి ముఖ్యమైన పంచాయితీ పరిధిలో ఉన్న కమ్యూనిటి ఎసెట్స్ సర్వేపై సిబ్బంది వేగవంతం చేయాలని ఎంపీడీవో ప్రసాద్ ఆదేశించారు. అలాగే వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు తో ఈ సర్వేసెస్ పెండింగ్ బ్యాలెన్స్ జమలు ఇతర ఈకెవైసీ, మేనేజ్మెంట్ పంక్షన్ ఇన్ ఫొటోస్ అప్డేట్ చేసే ప్రక్రియ నెలాఖరు లోగా ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ప్రతిభ సాధించిన విద్యార్థులు



**పద్మనాభం. పెన్ పవర్, జనవరి 23 :** పద్మనాభం మండలంలోని కృష్ణాపురం కే.జీ.బీ. జీ.బీ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి హిందీ ప్రతిభ పరీక్షలు పాల్గొని ప్రతిభ సాధించిన విద్యా ర్థులను పాఠ శాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందిం చారు. రాష్ట్ర జరిగిన హిందీ పరీక్ష లో ఇందులో కృష్ణాపురం విద్యార్థులు హిందీ టీచర్ ఎన్.కో మలి సహకారంతో పాల్గొన్నారు అని ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో మెరిట్ సర్టిఫికేట్‌తో పాటు 5 బంగారు పత కాలు. 7 వెండి పతకాలను సాధిం చారు .డీ.ఈ.వో ఎన్. ప్రేమ కుమార్, ఏ.పి.సి.జె చంద్ర శేఖర్, జి.సి.డి ఓ డాక్టర్ కాలేషా బేగం విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందిం చారు.

# ఉపాధి హామీని ఉపయోగించుకోవడంలో వైఫల్యం ఎందుకు?

## ఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్ వేదికపై ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.




**పెన్ పవర్, జనవరి 23** గిరిజన ప్రాంతంలో కనీసం చాలా గ్రామాలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం కూడా లేని పరిస్థితులు అత్యధికంగా ఉన్న ఆ సమస్యల పరిష్కారం దిశగా ఆయా గ్రామ స్థానిక ప్రజాప్రతినిధులు గాని అధికారులు గాని ఎందుకు దృష్టి సారించడం లేదని, ఆ సమస్యలను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పరిష్కరించేందుకు ఎందుకు చొరవ చూపలేకపోతున్నారని ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం పేర్కొన్నారు. అరకులోని బుధవారం జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటికీ రహదారి సౌకర్యం లేక అత్యవసర పరిస్థితుల్లో సమయానికి హాస్పిటల్ కి వచ్చే పరిస్థితి లేక ఇబ్బంది పడుతున్న గ్రామాలు అనేకమని అయినా ఆ సమస్యలను అధిగమించేందుకు ప్రజాప్రతినిధులు ఎందుకు చొరవ చూపడం లేదన్నారు. ప్రతి గ్రామానికి ఉపాధి హామీ పథకంలో రహదారులు వేసుకునేందుకు అవకాశం ఉన్న అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఆ దిశగా ఎందుకు అడుగులు వేయడంలో వైఫల్యం చెందుతున్నారని ఆయన నిలదీశారు. భూముల అభివృద్ధి, పండ్ల తోటలు, చెరువులు వంటి వాటికి ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకుంటున్న తరుణంలో రహదారు లేని గ్రామాలకు కూడా రహదారులు నిర్మించుకునే అవకాశం ఈ పథకంలో ఉన్నప్పుడు ఇంకా డోలిమోతల సమస్య ఎందుకు ఉత్పన్నమవుతుందని ఆయన అన్నారు. సౌకర్యం లేదో ఆ గ్రామాలకు ఉపాధి హామీ పథకం ద్వారా రహదారి నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఎందుకు ఇప్పటి వరకు చొరవ చూపడంలో వైఫల్యం చెందారో తెలియజేయాలని ప్రశ్నించారు. ఇక్కడ ఉపాధి పనులు లేక వలసలు పోయవలసిన పరిస్థితులు ఏర్పడేవని ఉపాధి హామీ పథకం వచ్చిన తర్వాత కొంత వెసులుబాటు దొరికిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎన్ ఆర్ జి ఎస్ అనేది ఒక గొప్ప పథకంగా పేర్కొన్నారు. అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉన్నప్పుడే దాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

స్థానిక ప్రజలు, వీఆర్పీలు స్థానికంగా గ్రామాలకు అందుబాటులో ఉన్నటువంటి వారంతా కూడా ఏ గ్రామాలకు రహదారి సౌకర్యాలు లేదో గుర్తించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఆ పనులను పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. రహదారి సౌకర్యం ఏర్పడినప్పుడే ఆ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సహకారం లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి స్థానికంగా ఉన్న మనమంతా కూడా దృష్టి సారించకపోవడం వల్లే అపరిష్కృతంగా ఉండిపోతున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మిత, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, జడ్పిటిసి శెట్టి రోషిని, డి విఓనిర్మలాదేవి, పిడి విద్యాసాగర్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, టి ఇటి డబ్ల్యూ, ఏ ఈ పి ఆర్ పాల్గొన్నారు.

# జువైనర్ హెూమ్ లో మాకు నరకం చూపిస్తున్నారు





**ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించిన బాలికలు**

**మమ్మల్ని మా తల్లిదండ్రులకు అప్పగించండి ఇంటికి పోతాం**

**బాలికలనుమానసిక రోగులుగా మారుస్తున్నారంటూ బాలికల ఆరోపణలు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 22:** విశాఖపట్నం విశాఖ వ్యాలీ సమీపంలో గల జువైనల్ హెూమ్ ప్రభుత్వ ప్రత్యేక బాలికల సదనం మరియు పరిశీలన గృహం.నుండి రోడ్డు పైకి వచ్చిన బాలికలు,మాకు లోపల నరకం చూపిస్తున్నారని బాలికల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మమ్మల్ని మా ఇంటికి పంపించివేయండి. స్లీపింగ్ టాబ్లెట్స్ ఇస్తూ మానసిక రోగులుగా మారుస్తున్నారు అంటూ జోనల్ హెూమ్ ప్రహరీ గోడ ఎక్కిఅరుపులు కేకలతో ఆత్మహత్యయత్నం చేసిన బాలికలు.విశాఖపట్నంలో ప్రభుత్వ జువైనల్ హెూమ్ బాల నేరస్తులు వీధి బాలలు హెూమ్ లో ఉంచుతారు. గతంలో విశాఖ వ్యాలీ స్కూల్ సమీపంలో గల జువైనల్ హెూమ్ లో బాలికలకు బాలురకు వేరువేరుగా హెూమ్ లు ఉండేవి.కొద్ది సంవత్సరాలు క్రితం ఆరిలోవ దీనదయలపురం సమీపంలో బాలురకు జువైనల్ హెూమ్ నిర్మించి తరలించారు. విశాఖ వ్యాలీ సమీపంలో గల బాలుర జువైనల్ హెూమ్ లో బాలికలను తరలించారు. ఇది ఇలా ఉండగా ఈరోజు బాలికల జువైనల్ హెూమ్ నుండి బాలికలు బయటకు తరలివచ్చి నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. తమను వారి సొంత వారికి, తల్లిదండ్రులకుఅప్పగించాలని,

జువైనల్ హెూమ్ లో బాలికలకు నరకం చూపిస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు స్లీపింగ్ టాబ్లెట్లు ఇస్తూ మానసిక రోగులుగా మారుస్తున్నారంటూ ఆరోపణలు చేసారు.

జువానల్ హెూమ్ ఘటనపై స్పందించిన హెూం మంత్రి






వంగలపూడి అనిత.

నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చీ మరియు విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి

బాలికల ఆరోపణలపై ఆరా

మహిళా పోలీస్ అధికారి,తహశీల్దార్ నేతృత్వంలో బాలికలతో మాట్లాడి,పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఆదేశం.

తక్షణమే విచారణ చేపట్టి సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కి ఆదేశం.

ఆరోపణలు వాస్తవమని తెలితే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశం



# అరకులో పాస్ పోర్ట్ సేవా కేంద్రం.





**అరకులోయ పెన్ పవర్ 22:** అరకులోయ మండల కేంద్రం తపాల శాఖ కార్యాలయంలో పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని బుధవారం ప్రారంభోత్సవం చేసిన ఎంపీ తనూజరాణి. ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం సంయుక్తంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పాస్ పోర్ట్ సేవా కేంద్రం లేక గిరిజలంతా ఇబ్బందులు పడే వారిని. పాస్పోర్ట్ కావాలంటే పోలీస్ వెరిఫికేషన్ సులువుగా అయినా దానికి సంబంధించిన దరఖాస్తు చేసుకోవడమే ఆదివాసీలకు పెద్ద కష్టంగా ఉండేదని. వెరిఫికేషన్ అయినా పాస్పోర్టు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితులు ఇప్పటివరకు ఎదుర్కొన్నామన్నారు. ఎప్పుడు పాస్పోర్ట్ సేవా కేంద్రము అరకు లోయ లో వచ్చిందని. దానికి సంబంధించిన విచారణ అధికారులు ఆయన పోలీసులు కూడా మన దగ్గరలోనే ఉంటారని. సమస్యను ఆదివాసీలందరికీ ఉపశమనం లభించినట్టేనన్నారు. విజయవాడ విశాఖపట్నం వెళ్లి పాస్పోర్ట్ కు దరఖాస్తు చేసుకునే పరిస్థితిని ఇప్పటివరకు ఎదుర్కొన్నామన్నారు. అరకులోయలో పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నా అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న వారికి పాస్ పోర్ట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్పోర్ట్ ఉన్నతాధికారి, పోస్టల్ శాఖ ఉన్నత అధికారి, తపాల శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత వారోత్సవ ర్యాలీ.




**అరకులోయ పెన్ పవర్ 22:** జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా నెహ్రూ యువ కేంద్ర విశాఖపట్టణం జిల్లా వారు అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో బుధవారం జాతీయ రహదారి భద్రత పై యువతకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు పై యువతకు అవగాహన కల్పిస్తూ రహదారిపై ర్యాలీ నిర్వహించినట్లు విశాఖపట్నం డిప్యూటీ డైరెక్టర్ జి మహేశ్వరరావు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ప్రయాణాలు చేస్తున్నారని దీని వలన ప్రాణాలు కోల్పోతున్నారని కాబట్టి సమాజంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి వారి ప్రాణాలను కాపాడుకుంటూ ఎదుట వారి ప్రాణాలను కూడా రక్షించాలని తెలియజేస్తూ నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాజేష్ అండ్ టీం, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులందరికీ పీఎం జన్మన్ ఇల్లులు మంజూరు చేయాలి. -సిపిఎం







**అరకులోయ పెన్ పవర్ 22:** :ప్రధానమంత్రి జన్మన్ యోజన గృహ నిర్మాణం యూనిట్ విలువలు ఐదు లక్షలకు పెంచాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గృహ నిర్మాణ శాఖ కార్యాలయం ముందు నిరాశన చేపట్టారు. అలాగే సిపిఎం ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. సిపిఎం పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ,

ఆదిమ జాతి గిరిజనులైన పీఎం జన్మన్ 2,39,000 తో హౌసింగ్ మంజూరు చేసి ఉన్నారు. గిరిజన ప్రాంతంలో గౌరవంగా ఒక కుటుంబం జీవించాలంటే ఇల్లు నిర్మాణం కొరకు సుమారు ఐదు నుండి పది లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. ప్రస్తుతం పీఎం జన్మన్ ఇల్లులకు రెండు లక్షల 39,000 తో ఇల్లు పూర్తి చేయాలంటే చాలా కష్టంగా ఉంది. ఇసుక ఐరన్ తాపీ మేస్త్రీల కూలీలు ఇతర ముడి సరుకులు రేట్లు విపరీతంగా పెరగడం వలన ఇల్లు పూర్తి చేయడం కలగా ఉందని. ఉన్న గుడిసె తొలగించి ఇల్లులు కట్టుకోవాలని బేస్మెంట్ మొదలుపెట్టిన వారు ఇల్లు నిర్మాణానికి పెట్టుకున్న కూలీలకు కూలి ఇవ్వడానికి డబ్బులు లేక భూములు అమ్ముకుంటున్న పరిస్థితి ఏజెన్సీలో ఉన్నాయి.

ఇల్లు స్థలాలు లేక ఉన్న ఇల్లు తొలగించి ఇల్లు నిర్మిస్తున్న బాధితులు అయోమయంలో ఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడిగా పీఎం జన్మన్ హౌస్ నిర్మాణం పూర్తి చేయుటకు కనీసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయవలసి ఉందని. పీఎం జన్మన్ హౌసింగ్ యూనిట్ ఐదు లక్షలు పెంచకపోతే ఏజెన్సీలో నిర్మిస్తున్న ఇల్లులు ముండిగోడలుతో మిగిలే ప్రమాదం ఉందని.

తెల్ల రేషన్ కార్డు దారులకు గత ప్రభుత్వ ఆయాంలో ఇళ్ల పట్టాలు తీసుకొని మోసపోయి ప్రభుత్వం మంజూరు చేసే ఇల్లుల కోసం ఎదురుచూస్తున్నారని.గిరిజన ప్రాంత ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామాల్లో పర్యటించి పీఎం జన్మన్ హౌసింగ్ నిర్మాణ పనులు లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకుని ఇల్లు పూర్తి నిర్మాణానికి అయ్యే ఖర్చు ఎంత అవుతుందో తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయాలని అన్నారు.పీఎం జన్మన్ ఇల్లులు అర్హులైన నాన్ పి వి టి జి లకు వర్తింపజేసి పేదలందరికీ ఉండడానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు నాయకులు జి .బుజ్జి బాబు జి.సత్యరావు ,పెసా కార్యదర్శి నితీష్ రాజశేఖర్ కె .ఆనంద్ బి. శేసయ్యా,మత్య బాబు, శ్రీను, విజయలక్ష్మి ,దేవి, చిలకమ్మ, తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పేన్ పవర్ రిపోర్టర్ కు గాయాలు

- చింతపల్లి ప్రాంతీయ హాస్పిటల్ కి తరలింపు





**చింతపల్లి పెన్ పవర్ జనవరి 22:**-మండలంలోని పెదవలస రింతాడ మధ్య జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పెన్ పవర్ దినపత్రిక అల్లూరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు కు తీవ్ర గాయాలయ్యాయి. పెదవలస సమీపంలోని పిల్లిగొంది గ్రామంలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ద్విచక్ర వాహనం లో వస్తుండగా జడుమూరు లో అకస్మాత్తుగా మేకల మంద అడ్డు రావడంతో తప్పించబోయి వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో చంటిబాబు కు కాలు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. 108 లో చింతపల్లి ఆస్పత్రికి తీసుకురాగా స్థానిక ఎముకల వైద్యులు పరీక్షించి చేతి ఎముక విరిగిందని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం తరలించారు. గాయపడిన చంటి బాబుని జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుందరి రామక్రిష్ణ, జీకేవీధి, చింతపల్లి పాత్రికేయులు, పరామర్శించారు.

# అరిలోవలో సర్వీస్ ప్రొవైడర్స్ మెలా

జీవీఎంసీ మెప్మా హెూమ్ ట్రయాంగిల్ సంయుక్త ఆధ్వర్యంలో





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 22:** జీవీఎంసీ, మెప్మా మరియు హెూమ్ ట్రయాంగిల్ సంయుక్త ఆధ్వర్యం లో సర్వీస్ ప్రొవైడర్లను ఇ-కామర్స ప్లాట్ఫామ్లోకి ఆన్బోర్డ్ చేయడానికి జోన్-%××%, 9,10,11,12,13పరిధిలో ఉన్న వివిధ సర్వీస్ ప్రొవైడర్ లకు
తోటగరువు రాదకృష్ణ కల్యాణమండపం లో నిర్వహించడం జరిగింది,ఈ మేళా లోసుమారుగా 126, మంది వివిధ వృత్తులు కు సంభించన వారు, శిక్షణ కొరకు దరఖాస్తు చేసున్నారు.జోన్, ఈ సందర్భంగా 2,అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, శ్రీరామ్ మాట్లాడుతూ సర్వీస్ ప్రొవైడర్లకు శిక్షణ అనంతరం హెూమ్ ట్రయాంగిల్ సంస్థ వారి యాప్ ద్వారా సర్వీస్ ప్రొవైడర్లను ఆన్ బోర్డ్ చేయడం జరుగుతుందనీ,
మొదటి దశలో వడ్రంగులు, ప్లంబింగ్ సేవలు, విద్యుత్ సేవలు, ఉపకరణాలు (వీటిలో ఎసి, రిఫ్రిజిరేటర్/వాషింగ్ మెషీన్ %థ% వాటర్ ప్యూరిఫైయర్, గీజర్ ఉంటాయి) బ్యూటీషియన్స్(మహిళలు %థ%పురుషులు) కేటగిరీల నందు సర్వీస్ ప్రొవైడర్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో 10వార్డు కార్పొరేటర్,మద్దిల రామలక్ష్మి, రాజశేఖర్,టీడీపీ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసిరావు,9వవార్డు ఇంచార్జి, బుడుమూరు గోవింద్ 12,వార్డు అధ్యక్షులు, గాడి సత్యం,10,వార్డు అధ్యక్షులు, గాడు అప్పలనాయుడు,తురకపూడి బాలస్వామి, మజ్జి రమణి,రాపర్తి గణపతి,జీవీఎంసీ సిబ్బందిపాల్గొ న్నారు,

# ముగ్గురు చిన్నారులు మృతితో కదిలిన వైద్య యంత్రాంగం

- 3 పేజి తరువాయి

డిఎం అండ్ హెచ్ ఓ జమాల్ బాషా అన్నారు. విశాఖ డీసీహెచ్ఎస్ శంకర్ ప్రసాద్ తో కలిసి బుధవారం వాము గెడ్డ గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల ఆ గ్రామంలో ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందిన విషయం వివిధ దినపత్రికలలో కథనాలుగా ప్రచురితం కావడంతో జెర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మణిదీప్, చింతపల్లి ఆసుపత్రి సూపరిండెండెంట్ ప్రభావతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలోని 53 మంది నవజాత, శిశువులు చిన్నారులకు, అదేవిధంగా గర్భిణీలు బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. అనంతరం చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో చింతపల్లి, జికె వీధి మండలాలకు చెందిన వైద్యులు వైద్య సిబ్బందితో వారు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో జమాల్ బాషా మాట్లాడుతూ పెన్ పవర్ పేపర్ లో ప్రచురణ క్లిప్పింగ్ ను డాక్టర్లు చూపిస్తూ పురావతం కాకుండా చూసుకోవాలని వైద్యులకు సలహా ఇచ్చారు నవజాత శిశువుల మృతిపై విశాఖపట్నం కేజీహెచ్ నుంచి వైద్య ఆరోగ్యశాఖ బృందం వచ్చి విచారణ నిర్వహిస్తారన్నారు. ఏరియా ఆసుపత్రిలో వైద్యులు కొరత ఉందని, త్వరలో వైద్యులను భర్తీ చేస్తామన్నారు. మొట్టమొదటిగా చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమిస్తామన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యమందించాలని, రోగులతో సామరస్య పూర్వకంగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని



సూచించారు. ఉన్న వైద్యులు శతశాతం సర్వీసు అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదన్నారు. వైద్యులు విధుల సమయంలో అత్యవసరం అయితే తప్ప రోగులను విస్మరించి చరవాణి లలో సెల్ ఫోన్ లో సంభాషిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. జనన ధ్రువపత్రాలు ఇచ్చేటప్పుడు నగదు వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని, విచారణలో నిజానిజాలు తేలితే చర్యలు తప్పవన్నారు. ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని, బయట మందులు కొనుక్కోవాలని సూచించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మీదట ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా ఆసుపత్రికి మంచి గుర్తింపు వచ్చేలా వైద్యులు, వైద్య సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించి రోగులకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆసుపత్రి సూపరిటెండెంట్ ప్రభావతి, చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, నర్సింగ్ సూపరిండెంట్ పద్మావతి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# చిలకపేటకు విద్యుత్ వెలుగులు





- చీకటిలో నుండి వెలుగులోనికి చిలకపేట వాసులు
- ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం:ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 22:** జీవీఎంసీ 39 వ వార్డు చిలకపేటలో గత కొన్ని ఏళ్లుగా చీకటి అలుముకుంది. గ్రామానికి చెందిన 21 కుటుంబాలు తమ ఇళ్లకు విద్యుత్ మీటర్లు లేక అందాకారంలో మగ్గిపోయారు. తమ సమస్య పరిష్కరించమని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు వేడుకున్నారు. ఏళ్ల తరబడి విద్యుత్ లేక చీకటిలో బ్రతుకుతున్న బాధితుల సమస్యకు వంశీకృష్ణ శ్రీనివాస్ విస్మయం చెందారు. అభివృద్ధి చెందిన మహానగరంలో విద్యుత్ మీటర్ లేకపోవడం ఏంటని ఆశ్చర్యపోయారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి విద్యుత్తు మీటర్లు లేని నివాసాలకు టెంపరరీ విద్యుత్ మీటర్లు వేయించారు. దీంతో బాధితుల్లో కళ్ళల్లో ఆనందం పొంగిపొర్లింది. చీకటి నుంచి వెలుగులు తెప్పించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పై కృతజ్ఞత భావం నిండిపోయింది. తమ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణకు దుస్సాలువాలతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్యను సొంత సమస్యగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది పడే ఎటువంటి సమస్య ఉన్నా సరే తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటు వేసిన ప్రజలకు న్యాయం చేయడం నా కర్తవ్యమని చెప్పారు.

## శ్రీ పూర్ణపుష్కల అయ్యప్ప స్వామి కి టేకు చెక్కల తలుపుల విరాళం.

ఆదిత్య బుక్స్ స్టేషనరీ ఓనర్





**పాడేరు,పెన్ పవర్ జనవరి 22.**అల్లూరి జిల్లా పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు లో పురాతన కాలం నాటి నుంచి ఆనవాయితీగా వస్తున్న
శ్రీశ్రీశ్రీ పూర్ణపుష్కల అయ్యప్ప స్వామి గుడి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారికి టేకు చెక్క తలుపులు విరాళంగా ఇచ్చిన ఆదిత్య బుక్ స్టేషనరీ ఆదిత్య. విరాళాలు ఇచ్చిన దాతలకు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎం వి డి యం స్కూల్ లోసోలార్ ప్యానెల్







ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**4 లక్షలతో సోలార్ ప్యానల్ ఏర్పాటు,వేదాంత కంపెనీ వితరణ**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 22:**దక్షిణ నియోజకవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపిన వేదాంత కంపెనీ సీఈఓ సతీష్.
39 వ వార్డు పరిధిలో గల లక్ష్మీ టాకీస్ వద్ద వున్న ఎంవిడియం హైస్కూల్ స్కూల్లో వేదాంత విజీసీబీ పోర్ట్ సహకారంతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజ్ఞప్తి మేరకు 4 లక్షల తో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు.
స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే స్పందించి తక్కువ సమయంలో
సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయడం పట్ల స్కూల్ యాజమాన్యం, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు .కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వేదాంత కంపెనీ వారు సామాజిక విధి నిర్వహణలో భాగంగా దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగ్గ విషయమే ఈ సందర్భంగా తెలిపారు
దక్షిణ నియోజకవర్గం లో ఎం వి డి ఎం స్కూల్ తో పాటు, ఉమెన్స్ కళాశాల మరియు మిగిలిన పాఠశాలలో కూడా పలు కార్యక్రమాలు చేపట్టాలని సీఈఓ సతీష్ ని ఎంఎల్ఏ కోరారు. ఈ సందర్భంగా వేదాంత సీఈవో మాట్లాడుతూ ఎమ్మెల్యే సౌత్ నియోజకవర్గ అభివృద్ధిలో పాల్గొనాలని,పలు స్కూలుతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన సేవా కార్యక్రమాలు చేపట్టాలని పలుమార్లు మా దృష్టి తీసుకు రావడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు దక్షిణ నియోజకవర్గం లో సామాజిక విధిగా చేపడుదామని వేదంతా కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాధిక్.జనసేన పార్టీ సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి.వేణు.కూటమి వార్డ్ అధ్యక్షులు చిన్న .దానేశ్, రాజు. లడ్డు బాయ్ .హీరా కోటమ్మా శ్రీనివాస్, గోవిందమ్మ, ప్రణీత్, పలువురు నేతలు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు , వేదాంత కంపెనీ సి ఎస్ ఆర్ హెడ్ లక్ష్మి , పాల్గొన్నారు...

